వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణోత్సవం

స్పటిక లింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్న పురోహితుడు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 21 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ప్రాకార మండపంలో కల్యాణమూర్తులైన స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి సేవను కొనసాగించారు. తూర్పునకు అభిష్టంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం జరిపారు. సుమారు గంటన్నరపాటు సాగిన వేడుకల్లో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని తిలకించారు. స్వయంభూ నారసింహస్వామికి నిత్యోత్సవాలు తెల్లవారుజామునే ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 3:30 గంటలకు ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి స్వామి, అమ్మవార్లకు బాలభోగం జరిపారు. స్వయంభూ నారసింహుడికి నిజాభిషేకం నిర్వహించి భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను గరుడ, తిరుచ్చి వాహనాలపై వేంచేపు చేసి వెండి మొక్కు జోడు సేవను ఊరేగించారు. రాత్రి దర్బార్ సేవ, నివేదన, శయనోత్సవం సేవ అత్యంత వైభవంగా సాగింది. రామలింగేశ్వర కుటుంబంతోపాటు స్పటిక లింగేశ్వరుడికి ప్రభాత వేళ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాన్ని సుమారు గంటన్నర పాటు జరిపారు. సాయంత్రం రామలింగేశ్వరుడికి సేవను శివాలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా సాగాయి. సుమారు 9వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.14,21,247 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

భువనగిరి ఖిలాను ప్లాస్టిక్ రహితంగా మార్చాలి

- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు

ప్లాస్టిక్ వ్యార్థాలను ఏరి అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 21 : భువనగిరి ఖిలాను ప్లాస్టిక్ రహితంగా మార్చాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు అన్నారు. స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి భువనగిరి ఖిలాపై ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఖిలా త్వరలో పర్యాటక కేంద్రంగా మారనుందని, దాంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఆరోగ్య రక్షణకు అయోడైజ్డ్ ఉప్పు వాడాలి

- మండల వైద్యాధికారి వంశీకృష్ణ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారి వంశీకృష్ణ

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 21 : విద్యార్థులు తమ ఆరోగ్య రక్షణ కోసం రోజూ అయోడైజ్డ్ ఉప్పును వాడాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. ప్రపంచ అయోడైజ్డ్ ఉప్పు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. పిల్లలు ఎదుగుదలతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు తినే ఆహారంలో ఉప్పు, కారం తగ్గించాలని సూచించారు. తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాందయాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు చిత్తరంజన్, ఏఎన్ఎం మమత, హెల్త్ అసిస్టెంట్ అజీజ్, ఆశ కార్యకర్త శిరీష పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పంపిణీ

మహిళలకు పెరటి కోళ్లు అందజేస్తున్న అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్

ఆలేరు రూరల్, అక్టోబర్ 21 : ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా మండలంలోని కొలనుపాక, శారాజీపేట గ్రామాల్లో సోమవారం మహిళా సంఘాల సభ్యులకు అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ పెరటి కోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఏపీఎం మీనా, సీసీ సరస్వతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి : సీఐ

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ మన్మథకుమార్

చౌటుప్పల్, అక్టోబర్ 21 : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీఐ మన్మథకుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సోమవారం సైబర్ నేరాలు, షీటీమ్, ట్రాఫిక్ రూల్స్, మత్తు పదార్థాల వాడకం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఇతరులతో పంచుకోవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, ఈపీకే లింక్‌ల మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను యువతకు వివరించారు. మహిళా భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాల గురించి చెప్పారు. గ్రామంలో బెల్ట్ దుకాణాలను బంద్ చేయాలని, లేదంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మయ్య, నాయకులు సుర్వి నర్సింహగౌడ్, దొనకొండ కృష్ణ, మార్క్స్, నర్సింహ, గణేశ్ యాదవ్, శ్రీశైలం పాల్గొన్నారు.

'బునాదిగాని కాల్వ పూర్తి చేసి సాగు నీరందించాలి'

మోత్కూరు, అక్టోబర్ 21 : అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వను పూర్తి చేసి రైతులకు సాగు నీరందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కాల్వను పూర్తి చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాల్వ నిర్మాణానికి రూ.267 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించిన ప్రభుత్వం.. తక్షణమే పనుల నిర్మాణానికి టెండర్లు పిలిచి మొదలు పెట్టాలని కోరారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు పసునూరి చంద్రారెడ్డి, ప్రభాకర్, రమేశ్, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో ఇండ్ల తొలగింపు

జేసీబీతో ఇండ్లను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

మోత్కూరు, అక్టోబర్ 21 : మున్సిపాలిటీలో ప్రధాన రోడ్డు విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న ఇండ్లను మున్సిపల్ అధికారులు సోమవారం తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు కొనసాగుతున్నందున అలసత్వం చేయకుండా అడ్డుగా ఉన్న ఇండ్ల యజమానులకు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు స్పందించని వారి ఇండ్లను జేసీబీతో తొలగించారు. రోడ్డు విస్తరణకు సహకరించాలని, లేకుంటే మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : అన్నంపట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 21 : రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, సుంకిశాల, పులిగిల్ల, కేర్చిపల్లి, మొగిలిపాక, వెల్వర్తి, రెడ్ల రేపాక, పహిల్వాన్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర 2,320 రూపాయలు పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, ఏపీఎం జానీ, నాయకులు కొమిరెల్లి సంజీవరెడ్డి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, భూక్యా భీమానాయక్, పాశం సత్తిరెడ్డి, రవి, సంజీవరెడ్డి, సతీశ్, సత్తిరెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

బీబీనగర్ : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నంపట్ల, ఎర్రబెట్టి తండా, బ్రాహ్మణపల్లి, పెద్దపలుగు తండాలో ఐకేపీ, చిన్నరావులపల్లి, బట్టుగూడెం, గుర్రాలదండి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుభాషిణి, తాసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ పద్మ, ఏపీఎం శ్రీనివాస్, నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, పాటోళ్ల శ్యామ్‌గౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, కాసుల ఆంజనేయులు, గడ్డం బాలకృష్ణగౌడ్, సందిగారి బస్వయ్య, బద్దం వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

మంచినీరు సక్రమంగా అందించి మన్ననలు పొందాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణయ్య

యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణయ్య

యాదగిరిగుట్ట, అక్టోబర్ 21 : యాదగిరిగుట్ట ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించి వారి మన్ననలు పొందాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వై.కృష్ణయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. చేతిపంపుల మరమ్మతులు, గొట్టపు బావులకు అమర్చిన పంపు సెట్లు, ప్యానెల్ బోర్డులు బాగు చేయడం, నీటిని సరఫరా చేసే పైపులైన్లకు, నల్లాలకు లీకేజీలు ఏర్పడితే మరమ్మతులు చేయడం, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇచ్చి సుశిక్షితులుగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎ.సబిత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పద్మావతి, ఏఈ ప్రజ్ఞ, ఎంపీఓ సలీం, గ్రిడ్ ఏఈ గణేశ్, గ్రామ పంచాయతీ పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

చేతి పంపుల మరమ్మతులపై శిక్షణ

రాజాపేట : మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి పంపుల మరమ్మతులు, పైపులైన్ లీకేజీ, ఎలక్ట్రిల్ మోటార్ల రిపేర్, నీటి నాణ్యతోపాటు క్లోరినేషన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

ఆలేరు రూరల్ : నీటి సరఫరా వ్యవస్థలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి కర్ణాకరన్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేసే ఉద్యోగులకు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా సోమవారం 4వ రోజు శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ, వాటర్‌మెన్స్, కారోబార్లు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్టు

- 7 మోటార్ సైకిళ్లు స్వాధీనం

భువనగిరి అర్బన్, అక్టోబర్ 21 : చోరీ కేసులో పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేసి 7 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టణ ఎస్ఐ సుధీర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పోలీసులు సోమవారం పట్టణంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాన్ని ఆపేందుకు యత్నించారు. బైక్‌పై ఉన్న కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం కంచెర్ల గ్రామానికి చెందిన కొక్కు గణేశ్ వాహనం నిలుపకుండా పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. గణేశ్‌ను విచారించగా పలు ప్రాంతాల్లో 7 బైక్‌లను దొంగలించానని అంగీకరించాడు. దొంగిలించిన బైక్‌లను తన అత్త గారి ఊరు నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం గారకుంటపాలెంలో దాచినట్లు చెప్పాడు. వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి : సీపీఎం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 21 : మార్కెట్ యార్డులో రైతులు వరి ధాన్యం పోసి 15 రోజులు కావస్తున్నా కొనుగోళ్లు చేయడం లేదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని మార్కెట్‌ను సోమవారం ఆయన పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఆయన వెంట నాయకులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, రైతులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్, అక్టోబర్ 21 : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు ఉప్పు కృష్ణ సోమవారం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతి పత్రం అందజేశారు. అకాల వర్షాలతో తడిసిన వడ్లు ఆరబెట్టడం, పట్టాలు, కూలీల ఖర్చులు రైతులకు అదనపు భారం అవుతుందన్నారు. మ్యాచర్ తరుగుదలతో సంబంధం లేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడంతోపాటు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎత్తివేతను ఉపసంహరించుకోవాలి

మోత్కూరు, అక్టోబర్ 21 : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎత్తివేతను ఉపసంహరించుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ (వీఆర్‌పీ) జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేశ్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. పాత తాలుకా కేంద్రమైన మోత్కూరులో 41 సంవత్సరాల క్రితం ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేసిందని, ఇది మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, అమ్మనబోలు, వలిగొండ మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఈ కార్యాలయం ఎత్తివేయడం వల్ల ప్రజలకు 50 కిలోమీటర్ల దూరభారం పెరుగుతుందన్నారు. వీఆర్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు కోమటి అనిల్, నాయకులు సాయి, వెంకన్న, సత్యం పాల్గొన్నారు.

రాజాపేట ఏఓగా పద్మజ బాధ్యతలు

రాజాపేట, అక్టోబర్ 21 : మండల వ్యవసాయాధికారిగా పద్మజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పద్మజ ఖమ్మం జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి ఏఓగా విధులు నిర్వహిస్తున్న అపర్ణ భువనగిరి జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయానికి వెళ్లారు.

మూసీ సుందరీకరణ కాదు.. శుద్ధీకరణ చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

ఆలేరు టౌన్, అక్టోబర్ 21 : హైదరాబాద్‌లోని మూసీ నదిని సుందరీకరణ కాదు.. శుద్ధీకరణ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరులోని వైఎస్ఎన్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ పట్టణ రెండవ మహాసభలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి లండన్, దుబాయ్ నగరాలను చూసి మూసీని సుందరీకరణ చేస్తామని ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో పెద్ద టవర్లు, హోటళ్లు నిర్మించేందుకు 50 ఏండ్లుగా ఉంటున్న నిరుపేదలను ఖాళీ చేయిస్తున్నారని మండిపడ్డారు. ముందుగా పునరావాసం, ఉపాధి కల్పించి, నష్టపరిహారం అందించి పేదలను ఖాళీ చేయించాలని ప్రభుత్వానికి సూచించారు. మూసీ ప్రక్షాళన అనేది 20 కిలోమీటర్లు మాత్రమే కాదని, నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లా వరకు శుద్ధీకరణ చేసి గోదావరి జలాలు అందించాలని కోరారు. మూసీని ఎకనామిక్స్ జోన్‌గా చూస్తున్నారు తప్ప.. శుద్ధీకరణ జోన్‌గా చూడడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష కమిటీ వేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. మహాసభలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, నాయకులు జయరాములు, గడ్డం వెంకటేశ్, దూపటి వెంకటేశం, రమేశ్, మల్లేశ్, బాలరాజు, యాదగిరి, రాజేశ్, నరేశ్, గణేశ్, విప్లవ్, నవీన్, నాగరాజు పాల్గొన్నారు.

మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

- మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రస్వామిమాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రస్వామి మాదిగ

యాదగిరిగుట్ట, అక్టోబర్ 21 : ఎస్సీ వర్గీకరణ చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ అన్నారు. పార్టీ జిల్లా నాయకుడు బూడిద జానీ అధ్యక్షతన పట్టణంలో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, గోపాల్‌దాస్, యాదగిరి, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొల్లూరి హరీశ్, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివ

భువనగిరి అర్బన్, అక్టోబర్ 21 : విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అన్నారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు విడుదల చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భవానిశంకర్, సతీశ్, చింటు పాల్గొన్నారు.

యాదవ సత్రం నిర్మాణానికి కృషి

- ప్రభుత్వ విప్ ఐలయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్


యాదవ సత్రం భూమి పూజలో ప్రభుత్వ విప్ ఐలయ్య, మాజీ ఎంపీ బడుగుల

యాదగిరిగుట్ట, అక్టోబర్ 21 : యాదవ భవన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో యాదవ సత్రం నిర్మాణానికి తమ వంతు కృషి ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. పట్టణంలో 2ఎకరాలలో యాదవ సత్రం నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో యాదవ్ సత్రం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రతి భక్తుడికి విడిదిని చ్చేలా యాదవ సత్రం నిర్మించేందుకు ప్రభుత్వంతోపాటు తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ భవన్ చైర్మన్ బద్దుల రాంబాబు యాదవ్, వైస్ చైర్మన్ బత్తుల ప్రకాశ్ యాదవ్ పాల్గొన్నారు.

మోటకొండూర్ మండల అభివృద్ధికి కృషి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్, అక్టోబర్ 21 : మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు నుంచి చాడ గ్రామం వరకు డీఎంఎఫ్‌టీ నిధులు రూ.2కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక సమస్యలపై ప్రభుత్వ విప్‌కు పలువురు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్‌గౌడ్, నాయకులు వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్‌రెడ్డి, రఘునాథరాజు, రంగయ్య, జంగారెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

'ఇందిరమ్మ కమిటీలను గ్రామసభల్లో ఎంపిక చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

మోత్కూరు, అక్టోబర్ 21 : ఇందిరమ్మ కమిటీలను గ్రామ, వార్డు సభల ద్వారా ఎంపిక చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ నెం.33 ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని నిబంధనలు ఉన్నా కాంగ్రెస్ వారితో కమిటీలు వేసి అధికారులకు పంపుతున్నారన్నారు. ఇలాంటి కమిటీలను రద్దు చేసి గ్రామ, వార్డు సభలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, నాయకులు కొండ సోంమల్లు, మర్రి అనిల్‌కుమార్, దబ్బేటి శైలజ, అనిత, పిచ్చయ్య, మల్లయ్య, సత్యంగౌడ్, విద్యాసాగర్, మత్స్యగిరి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాఘవాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యారెడ్డి

ఆలేరు రూరల్, అక్టోబర్ 21 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అయినాల చైతన్యారెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపురం, కొల్లూరు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్‌గౌడ్‌తో క